# పిచ్చివాళ్లు

రచన : బులుసు-జీ-ప్రకాష్

బయలుదేరాం—ఒక యాభైమంది విద్యార్థులం—విశాఖ పట్నం ఎక్స్‌కర్షన్. అక్కడుండే సర్వవింతలూ చూశాం. అయితే పిచ్చిఆసుపత్రి ఒక్కటే మిగిలిపోయింది. ఎలాగైతేనేం—చేరుకున్నాం పిచ్చాసుపత్రిని. ఒక్కొక్క మహనీయుణ్ణి చూసుకువస్తున్నాం. మా విద్యార్థులంతా వారివిషయమై "అయ్యో పాపం!" అని ఎవరి విచారాన్ని వాళ్ళు వెల్లబుచ్చాం. ఒక్కొక్క పిచ్చివాణ్ణి ప్రశ్నించాం "మీ పేరేమిటి?" అని. అందరూ స మా ధా నా లు సావధానంగా చెప్పారు. అప్పుడు మేము ఊహించుకున్నాం "పిచ్చివాళ్ళు చాలా మంచివాళ్ళు!" అని.

కనబడ్డాడొక పెద్దమొద్దు కంఠధ్వనిచేసిన శుంఠ. "పదండ్రా అతన్నికూడా చూసి పేరేమిటో ప్రశ్నిద్దాం" అన్నాడొక అర్థంలేని విద్యార్థి. అందరం దగ్గరకెళ్లాం. మొట్టమొదట మాలో ఒక్కడే ప్రశ్నించాడు.

"ఓయ్! నీ పేరు?"

"నువ్వెవరివి?"

"విద్యార్థిని"

"నువ్వు విద్యార్థినన్నావే! ఏమాత్రం చదువువచ్చునో చూస్తాను. నే నడిగిన ప్రశ్నకు సమాధానం యియ్యి. సమాధానం యిస్తే నాపేరేమిటో తెలియజేస్తా యిస్తావా?"

"ఓ!" అన్నట్లు బెంకాయ ఊపేడు మావాడు.

అదే సమయానికి ఒకకుక్క అలసిపోయి పరుగెత్తుకుంటూ వచ్చి, పిచ్చివాని ఒళ్ళోకి దూకి కూర్చుంది.

"అయితే ఇదేమిటి?" అన్నాడు పిచ్చాడు.

"కుక్క!"

"దాని ముడ్డి నాకు! "దొంగభడవా!" అనే సరికి మేమంతా అక్కడెక్కడూ ఉండకుండా ఒకేదౌడు!

ఆహా! పిచ్చివాళ్ళు చాలా మంచివాళ్ళు!

# కొన్ని వింత అనుభవాలు

రచయిత : చెరుకుమూడి రాధాకృష్ణమూర్తి

★

పొద్దున్నే లేచి సరియైన టైముకు రైలు అందుకోవాలని అనుకొని పడుకోడమూ...పొద్దెక్కి నిద్రలేవగనే గడియారానికి 'కీ' ఇవ్వడం మరిచిపోయిన సంగతి తెలుసుకొని నాలిక చప్పరించడమూ...

కొన్ని జరూరయిన సంగతులు జ్ఞాపకం వుంచుకోడంకోసం చేతిగుడ్డకు ముడులువేయడమూ...ఒక్కొక్క ముడి ఎందుకు వేసిందీ క్రమేణా మరిచిపోవడమూ...

రెక్కలొచ్చి పైకెగిరినట్లు రాత్రి కలగనడమూ.. తెల్లవారి పక్కమీదినుంచి లేవబోయి తూలుతూ కింద పడడమూ...

చక్కెరకోసం అరమైలు నడిచి స్టోరుకెళ్ళడమూ... చక్కెరకార్డు మరిచిపోయిన సంగతి తెలుసుకొని యింటిదారి పట్టడమూ...ఇంట్లో కార్డు పుచ్చుకొని స్టోరుకు తిరిగొచ్చి 'చక్కెరస్టాకులేదు' అనిపించుకోవడమూ...

హొటల్లో బాగా మెక్కి పొట్ట నవరించుకొని త్రేపుతూ బిల్లు చేతబట్టుకొని అయ్యరు బల్లదగ్గరకు రావడమూ... జేబులో తడిమిచూచుకుంటే పర్సునుకాస్తా ఎవడో గుటకాయిస్వాహా చేశారని తెలుసుకోడమూ...

పనికిమాలిన వ్రాతలువ్రాసి పత్రికాధిపతులకు పంపడమూ...పంపినదే తడవుగా 'రిమైండర్లు' కురిపించడమూ రెన్నెళ్ళు వుంచుకొని ఎడిటర్‌మహాశయుడు — వ్యాసాన్ని తిరగ్గొట్టడమూ ... క్లోజ్‌డుకవర్‌కు డెమెరేజి సమర్పించుకొని యువక రచయిత చెంపలు వాయించుకోటమూ...


## జీవానందరసాయనము

ఊరుపిచ్చుకల సత్తుతో ఫలరసములతో మలయాళ పద్ధతిలో తయారుచేయబడినది. స్త్రీ పురుషులకు గలుగు అన్ని వ్యాధులకు ఇది దివ్యౌషధము. రుచికరమైనది. పథ్యములేదు. సర్వకాలములందు యెల్లరు భుజింపదగినది.

జీవానందరసాయనమును పుచ్చుకొనిన జీవనరములలోచేరి వచ్చిన మేహ దుర్నీరు నశించును. స్త్రీ సంభోగముచే నేర్పడిన తెలుపు కాక, గ్రంధి, మేహవ్యాధి, మేహదురద, పిత్తపాండు, క్షయ, కాసలను పోగొట్టును దీనితోసాటి వేరొకటి లేదు. దురభ్యాసమువలన (హస్తప్రయోగాదులచే) గుహ్యావయము దుర్భలమై చిక్కిపోవును. వేడి, బలహీనము, ధాతునష్టము, స్వప్నస్ఖలితము, నరముల బలహీనత, ఆయాసము, దేహభీతి, ఆకలిలేకుండుట, మలబద్ధకం, గుల్మము, అజీర్ణం, నిద్రలేకుండుట, మేహకాక, రక్తముచెడుటచే గల్గు వ్యాధులు, మూలకాక, గుండెదడ, వెన్నునొప్పి, దగ్గు, ఇంద్రియము నీరై మూత్రములో పోవుట, స్త్రీలకడకుచేరినను తలచినను వెంటనే స్ఖలితమైపోవుట సంభోగచింత గలగనే తనకు తెలియకనే ఇంద్రియముపోవుట, కాలు చేతుల బలహీనత, జ్ఞాపకశూన్యము, దృష్టి మాంద్యము, మొదలైన లెక్కలేని వ్యాధులను పోగొట్టి, వీర్యవృద్ధి, ధాతుపుష్టి, రక్తవృద్ధి, భోగశక్తిని అపారముగ గల్గించును. శక్తి విహీనమై దుర్భలమైన గుహ్యేదయమునకు బలమునిచ్చి వృద్ధిచేసి రక్తకండరములను పెంపొందించును. సాటిలేని సంభోగానందమును గల్గించును. స్త్రీలకు గలుగు ఋతుదోషము, రక్తము అధికముగ స్రవించుట, సంతానాధిక్యమువలన దేహము కృశించుట, మర్మావయవము కృశించుట, బలహీనము, మర్మస్థానమున దురద, మంట, నొప్పి, వేడిచే తెలుపుకారుట, చర్మ సంబంధమైన మేహవ్యాధులు మొదలైన అనేక వ్యాధులను ఖండించి దేహమునకు, పుష్టి, బలము, కాంతిని కల్గించును. ½ పౌను టిన్ను 1-కి 2-12-0 తపాలాచార్జి 0-12-0

ధనలక్ష్మి అండు కో., సౌకారుపేట పోస్టు, మదరాసు.